بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 14.06.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 14.06.2019 తేదీన - మస్జిద్ బుశైల్ ఫుతూహ్ మొర్డన్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

గత ఖుత్బాలో నేను హజ్రత్ జైద్ బిన్ హార్స వివరములను తెలుపుచుంటిని. అందులో భాగంగానే తాయిఫ్ ప్రయాణ సంఘటనను ప్రస్తావించితిని. ఈ ప్రయాణము గురించి మరి కొన్ని వివరములు హజ్రత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారి రచన సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకము నుండి తెలిపెదను.

తాయిఫ్ ఒక సుప్రసిద్ధ నగరము. మక్కాకు తూర్పు దక్షిణాన సుమారు 40 మైళ్ల దూరాన ఇది వున్నది. ఆ కాలములో బనూ సఖీఫ్ తెగస్తులు అక్కడ నివాసముండేవారు. కాబా ప్రత్యేకతను ప్రక్కన పెట్టినచో తాయిఫ్ నగరము మక్కాకు పోటీగా వుండేది. ఇందులో చాలా పలుకుబడిన పెద్ద పెద్ద ధనికులు నివాసముండేవారు. తాయిఫ్ నగర ప్రాముఖ్యతను మక్కా వాసులు కూడ స్వయంగా ఒప్పుకొనేవారు. మక్కా వాసుల ఈ మాటను పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు ప్రస్తావించెను. لَوۡلَا نُزِّلَ ہٰذَا الۡقُرۡاٰنُ عَلٰی رَجُلٍ مِّنَ الۡقَرۡیَتَیۡنِ عَظِیۡمٍ (అజ్జుఖ్రుఫ్:32) అనగా ఈ ఖుర్‌ఆన్ ప్రసిద్ధమైన రెండు పురములలోని ఏ ఒక్క గొప్పవానిపై ఎందుకు అవతరించలేదు? 10 షవ్వాల్ నబ్వీ సం॥లో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ పర్యటించిరి. కొన్ని కథనముల ప్రకారము వారు ఒంటరిగానే వెళ్లిరి. కాని మరి కొన్ని కథనముల ప్రకారము జైద్ బిన్ హార్స కూడ వెంట వుండిరి. అక్కడికి చేరుకున్న తర్వాత వారక్కడ పది రోజులు బస చేసిరి. నగరములోని చాలా మంది నాయకులతో వ్యక్తిగతంగా భేటి అయిరి. కాని మక్కా వలె ఈ నగరమునకు కూడ ఇస్లాం స్వీకరించే అదృష్టము లేకుండెను. కావున అందరు నిరాకరించడమే కాక ఎగతాళి చేసిరి. తుదకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ అగ్ర నాయకుడు అబ్ద్ యాలైల్ వద్దకు వెళ్లి ఇస్లాం సందేశమందించిరి. కాని అతడు కూడ స్పష్టంగా తిరస్కరించడమే కాక అవహేళన చేసెను. అనంతరం ఆ దుష్టుడు నగరములోని దుర్మార్గులైన యువకులను వారిపై ఉసిగొల్పెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరము నుండి బయలు దేరిన తర్వాత వారు అల్లరి చేస్తూ వారి వెనుక వచ్చి వారిపై రాళ్లను విసరడం మొదలు పెట్టిరి. తద్వారా వారి శరీరము మొత్తం రక్తసిక్తమయ్యెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై రాళ్లు పడకుండా రాళ్లను అడ్డుకుంటున్నందున హజ్రత్ జైద్ బిన్ హార్స తలపై కూడ రాళ్లు పడెను. మూడు మైళ్ల వరకు దుర్మార్గులు వరుసగా వారిని దూషించుచు, రాళ్లు విసిరి.

తాయిఫ్ నుండి మూడు మైళ్ల దూరాన మక్కా నాయకుడైన అత్బ బిన్ రబీఅ తోట ఒకటుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చి ఇందులో ఆశ్రయము తీసుకొనిరి. క్రూరులు అలసిపోయి తిరిగి వెళ్లిపోయిరి. ఇక్కడ నీడన నిలబడి వారు సల్లం అల్లాహ్ తఆలాతో ఇట్లు దుఆ చేసిరి. ఓ నా అల్లాహ్! నేను నా బలహీనత, ప్రణాళిక లోపము, ప్రజల ఎదురుదాడి వలన నా శక్తిహీనతను నీకు తెలుపుచున్నాను. ఓ నా అల్లాహ్! నీవు అందరి కంటే ఎక్కువ కరుణించువాడవు, బలహీనులు, దిక్కులేని వారికి నీవే దిక్కు, రక్షకుడవు. నీవే నా పోషకునువి. నేను నీ వైభవ కాంతిలో శరణు వేడుకుంటున్నాను. ఎందుకనగా నీవే అంధకారములను దూరము చేయువాడవు, నీవే ఇహపరలోకములో శుభములకు వారసులను చేస్తావు.

అత్బ, షైబా అప్పుడు ఆ తోటలోనే వుండిరి. వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ స్థితిలో చూచి దూర దగ్గరి బంధుత్వము వలన లేదా జాతీయ భావన వలన లేదా తెలియని ఏదో ఒక కారణంతో తమ వద్ద నున్న అదాస్ అను నామము గల ఒక క్రైస్తవ బానిస ద్వారా ఒక పల్లెములో కొన్ని అంగూర ఫలములు వారి కొరకు

పంపించిరి. వారు సల్లం తీసుకొనిరి. నీ స్వదేశం ఎక్కడ? ఏ మతమును నీవు పాటించుతావు? అని అదాస్‌నుద్దేశించి అడిగిరి. నేను నేన్వా దేశస్తుడను, క్రైస్తవ మతమును ఆచరిస్తానని అతడు సమాధానమిచ్చెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లడిగిరి. అల్లాహ్ తఆలా సత్యదాసుడైన మత్తై కుమారుడు పుణ్యస్తుడైన యూనుస్ దేశమా? అదాస్ అవునని తెలిపి ఇట్లగిగెను. కాని మీకు యూనుస్ జీవితము గురించి ఎలా తెలుసు? వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బదులిచ్చిరి. అతడు నా సోదరుడు. ఎందుకనగా అతడు కూడ దైవ ప్రవక్తయే. నేను కూడ దైవ ప్రకవ్తనే. అనంతరం వారు అతనికి ఇస్లాం సందేశమందించిరి. దీని ప్రభావము అతనిపై పడగా అతడు ముందుకు వచ్చి వినమ్రతాపూర్వకంగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం హస్తములను ముద్దాడెను. ఈ దృశ్యమును దూరముగా నిలిచి వున్న అత్బ, షైబా కూడ తిలకించిరి. అదాస్ తిరిగి వారి వద్దకు చేరుకున్నప్పుడు వారు అదాస్‌తో ఇట్లనిరి. నీకేమైనదని అతని హస్తములను ముద్దాడితివి. ఈ వ్యక్తి నీ మతమును చెడగొట్టును. వాస్తవానికి నీ ధర్మము అతని ధర్మము కంటే ఉత్తమమైనది.

హ్రజత్ జైద్ ప్రస్థానము చేసి మదీనా చేరుకున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హ్రజత్ ఉసైద్ బిన్ హజీర్‌నకు సోదరులుగా చేసిరి. కొందరిట్లు వ్రాసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హ్రజత్ హంజకు సోదరులుగా చేసిరి. అందుకే ఉహద్ రోజున యుద్ధములో హ్రజత్ హంజ హ్రజత్ జైద్ పక్షమున వసియ్యత్ చేసిరి. ఈ విషయము గురించి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో అదనంగా ఇట్లు వ్రాసిరి. మదీనాకు చేరుకున్న కొంత కాలము తర్వాత జైద్ బిన్ హార్సనకు కొన్ని రూపాయలిచ్చి మక్కాకు పంపిరి. వారు కొన్ని రోజులలోనే వారి సల్లం కుటంబ సభ్యులను తీసుకొని క్షేమంగా మదీనా చేరుకొనిరి.

హ్రజత్ జైద్ బిన్ హార్స హ్రజత్ ఉమ్మె ఐమన్‌తో వివాహము చేసుకొనిరి. వారు తమ కుమారుడు ఐమన్ వలన ఉర్ఫ్ ఉమ్మె ఐమన్‌గా గుర్తింపు పొందిరి. వీరు ఎబిసీనియా దేశస్తురాలు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రి అబ్దుల్లాహ్ సేవకురాలు. వారి మరణము తర్వాత హ్రజత్ ఆమ్న వద్ద వుంటుండిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వయసు 6 సం॥లుండగా వారి పవిత్ర తల్లి మృతి చెందిరి. వారు సల్లంను వెంట తీసుకొని మదీనాకు వచ్చినప్పుడు ఉమ్మె ఐమన్ సేవాకురాలిగా వారి వెంట వుండిరి. పిన్న వయస్కురాలై వుండవచ్చును. తిరుగు ప్రయాణంలో హ్రజత్ ఆమ్న మృతి చెందిరి. మక్కా నుండి ప్రయాణమై వెళ్లిన రెండు ఒంటెలపైనే ఆమె ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీసుకొని మక్కా చేరుకొనిరి. ప్రవక్తృత్వ ప్రకటన కంటే ముందు మక్కాలోనే ఉమ్మె ఐమన్ వివాహము ఉబైద్ బిన్ జైద్‌తో జరిగెను. అతడు సైతం ఒక ఎబిసీనియా బానిసయే. వారిరువురికి ఒక కుమారుడు జన్మించెను. ఆ బాలుని పేరు ఐమన్ యుండెను. హ్రజత్ ఐమన్ హునైన్ యుద్ధములో అమరులైరి. హ్రజత్ ఉమ్మె ఐమన్ మృతి చెందిన తర్వాత వారి వివాహము హ్రజత్ జైద్‌తో చేయబడెను. ఉమ్మె ఐమన్ వారు సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎంతో ఆప్యాయతగా వ్యవహరించేవారు, వారికి సేవలందించేవారని మరో కథనములో గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. స్వర్గస్తురాలైన మహిళతో వివాహము చేసుకొని ఆనందపడాల్సిన వ్యక్తి ఉమ్మె ఐమన్‌తో వివాహము చేసుకోవలెను. కావున అప్పుడు హ్రజత్ జైద్ బిన్ హార్స వారితో వివామము చేసుకొనిరి. ఈ దంపతులకు హ్రజత్ ఉసామా జన్మించిరి. హ్రజత్ ఉమ్మె ఐమన్ ముస్లిములతో కలిసి ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిరి. ప్రస్థానము తర్వాత అక్కడి నుండి మదీనాకు తిరిగి వచ్చిరి. ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఈ సందర్భంగా వారు క్షతగాత్రులకు నీళ్లు త్రాగించేవారు, గాయాలకు పట్టి వేసేవారు. ఖైబర్ యుద్ధములో కూడ పాల్గొను అవకాశం వారికి లభించినది. 23 హిజ్రి సం॥లో హ్రజత్ ఉమర్ రజి. అమరులైనప్పుడు హ్రజత్ ఉమ్మె ఐమన్ చాలా రోధించిరి. ఎందుకు ఏడ్చుచున్నావని ప్రజలు ప్రశ్నించగా హ్రజత్ ఉమర్ అమరులైనందున ఇస్లాం బలహీనమైపోయిందని సమాధానమిచ్చిరి. హ్రజత్ ఉస్మాన్ ఖిలాఫత్ ఆరంభ కాలములో హ్రజత్ ఉమ్మె ఐమన్ మృతి చెందిరి.

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు ఉల్లేఖించిరి. మహాజిర్లు మక్కా నుండి మదీనా వచ్చినప్పుడు వారి వద్ద ఏమియును లేకుండెను. అన్సార్ ఆస్థి పాస్థులు కలిగివుండిరి. కావున ముహాజిర్లకు ప్రతి సంవత్సరం తమ తోటల ఫలములు ఇస్తాము, కాని వ్యవసాయము మాత్రం తామే చేస్తామని అన్సార్ ఒప్పందము

కుదుర్చుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కొన్ని ఖర్జూరపు వృక్షములు హజ్రత్ అనస్ తల్లి హజ్రత్ ఉమ్మె సులైమ్ అందించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వృక్షములను హజ్రత్ ఉసామా బిన్ జైద్ తల్లి అయిన హజ్రత్ ఉమ్మె ఐమన్‌కు అందించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ యుద్ధము నుండి తిరిగి మదీనాకు వచ్చిన తర్వాత అన్సార్ల కానుకలను ముహాజిర్లు తిరిగి ఇచ్చివేసిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కూడ హజ్రత్ అనస్ తల్లికి ఆ ఖర్జూర వృక్షములను తిరిగి ఇచ్చివేసిరి. వాటి బదులు ఉమ్మె ఐమన్‌కు తమ తోటలోని కొన్ని వృక్షములను ప్రసాదించిరి.

ఒక కథనము ప్రకారము హజ్రత్ ఉమ్మె ఐమన్ నడుచుకొంటూ మదీనాకు ప్రస్థానము చేయుచుండగా వారికి తీవ్ర దాహమయ్యెను. ఆమె చాలా పుణ్యస్తురాలు. అల్లాహ్ తఆలాతో వారికి చాలా ప్రత్యేక బంధముండెను. అప్పుడు వారి వద్ద నీళ్లు లేకుండెను. ఎండ చాలా ఎక్కువుండెను. వారు తమ తలపై ఏదో ఒక పిలుపు విని, పైకి చూడగా వారికిట్లు కనిపించెను. ఆకాశము నుండి ఒక కుండ వలె ఒక వస్తువు క్రిందికి వచ్చెను. దాని నుండి నీళ్ల తెల్లటి చుక్కలు పడుచుండెను. వారు ఆ చుక్కలను త్రాగిరి. తద్వారా వారి దాహము తీరెను. అనంతరం నాకెన్నడు దాహము కలగలేదు, ఉపవాసములో కూడ నాకు దాహమేర్పడేది కాని నేను దాహముతో వుండేదానిని కాదని వారు చెప్తుండేవారు. హజ్రత్ ఉమ్మె ఐమన్ కొంత నత్తిగా మాట్లాడేవారు. వారెవరినైనా సందర్శించినప్పుడు నత్తి వలన సలాముల్లాహ్ అలైకుమ్ అనేవారు. సలాముల్లాహ్ అలైకమ్ బదులు సలామున్ అలైకుమ్ లేదా అస్సలాము అలైకుమ్ అనాలని రసూలె కరీంస సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అనుమతినిచ్చిరి. ఇప్పుడదే సాంప్రదాయము కొనసాగుచున్నది.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత ఒకసారి హజ్రత్ అబూబకర్ (రజి) మాతో పాటు హజ్రత్ ఉమ్మె ఐమన్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పలకరించే విధంగా పలకరించేందుకు వారి వద్దకు రమ్మని హజ్రత్ ఉమర్ (రజి)తో అనిరి. మేము వారి వద్దకు చేరుకోగా వారు ఏడ్వడం మొదలు పెట్టిరి. అల్లాహ్ వద్ద నున్నది అతని ప్రవక్తకు మేలేదైనదే. కావున మీరెందుకు ఏడ్చుచున్నారని వారిద్దరు ప్రశ్నించిరి. ఇప్పుడు ఆకాశము నుండి దైవవాణి అవతరణ నిలిచిపోయినదని నేను ఏడ్చుచున్నాను అని ఆమె బదులిచ్చెను. ఆమె వారిద్దరిని కూడ ఇలా ఏడ్పించిరి. కావున వారు ఏడ్చిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ జైద్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్రనిచ్చిన బానిస, దత్తత తీసుకున్న కుమారులు కూడ. హజ్రత్ జైద్ వివాహమొకటి వారు హజ్రత్ జైనబ్ బిన్తె జహష్‌తో కూడ చేయించిరి. కాని ఈ వివాహము చాలా కాలము వరకు నిలువలేదు. హజ్రత్ జైనబ్‌నకు హజ్రత్ జైద్ విడాకులిచ్చిరి. అనంతరం ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైనబ్ బిన్తె జహష్‌తో వివాహము చేసుకొనిరి.

సీరత్ ఖాతమున్నబియ్యాన్ నుండి దీని వివరములు తెలుపుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ జైనబ్ ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త (తండ్రి సోదరి) అమీమ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె. చాలా పుణ్యస్తురాలు, ధర్మబద్ధత కలిగివున్నను వారి స్వభావములో కొంత మేరకు వంశ వైభవ భావన కూడ యుండెడిది. వారు సల్లం తమ సమీప బంధువైన జైనబ్ బిన్తె జహష్ వివాహము తాము స్వతంత్రత ప్రసాదించిన బానిస జైద్ బిన్ హార్సతో ప్రతిపాదించిరి. తమ వంశ వైభవము వలన మొదట జైనబ్ దీనిని ఇష్టపడకున్నను చివరికి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టి కోరిక దృష్ట్యా ఒప్పుకొనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోరిక, ప్రతిపాదన మేరకు జైనబ్ వివాహము జైద్‌తో జరిగెను. జైనబ్ సాధ్యమైనంత వరకు బంధమును కొనసాగించెను. కాని ఒక వైపు నేనొక గొప్ప వంశస్తులరాలినని హజ్రత్ జైనబ్‌నకు భావన యుండగా మరో వైపు తన అల్ప స్థాయి గురించి హజ్రత్ జైద్‌నకు కూడ ఆలోచన యుండెను. ఈ భావన క్రమేణ పెరుగుచు వారి దాంపత్య జీవితమును నిరుత్సాహ స్థాయికి చేర్చెను. తద్వారా భార్యాభర్తల మధ్య వైరుధ్యమును పెంచెను. ఈ వైరుధ్యము తీవ్ర స్థాయికి చేరినప్పుడు జైద్ బిన్ హార్స స్వయంగా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి జైనబ్ దురుసుగా మాట్లాడుచున్నారని ఫిర్యాదు చేసి, అందుకే నేను ఆమెకు విడాకులిస్తున్నాని వేడుకుకొనరి. విడాకులు ఇవ్వకూడదని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పి, అల్లాహ్‌తో భయపడుము, ఏదో ఒక రకంగా అనుబంధము కొనసాగించమని నచ్చజెప్పిరి.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఉపదేశమును తుచ పాటించుచు జైద్ మౌనము దాల్చి అక్కడి నుండి వెళ్లిపోయిరి. కాని చెదిరిన మనసులు కలవడం కష్టమయ్యెను. వైరుధ్యము ముదిరినది. ఎంత ప్రయత్నించినా సంసార జీవితం కొనసాగలేదు. కావున కొంత కాలము తర్వాత జైద్ విడాకులిచ్చిరి. జైనబ్ విడాకుల వ్యవధి ముగిసిన తర్వాత వారి వివాహము గురించి వారు సల్లం స్వయంగా ఆమెను వివాహము చేసుకోవాలని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు దైవవాణి అందెను. ఈ దైవాదేశములో చాలా వివేకముండెను. జైనబ్ ఆనందానికి కారణమగును. విడాకులు పొందిన స్త్రీని వివాహమాడుట ముస్లిములలో అపరాధముగా భావించడం అంతమగును. మరో ముఖ్యమైన వివేకమేముండెననగా హ్రజత్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దత్తత పుత్రుడునైందున అతను విడాకులిచ్చిన స్త్రీని వారు సల్లం స్వయంగా వివాహము చేసుకున్నందున దత్తత పుత్రునికి స్వంత పురుషుని నియమములు వర్తించవని తెలిసిపోవును. తద్వారా ఆరబ్‌లోని మూర్ఖత్వ ఆచారము ముస్లిముల నుండి పూర్తిగా దూరమైపోయెను.

కావున వారు సల్లల్లాహు అలైహి వసల్లం జైనబ్‌తో వివాహము చేసుకొనుటకు నిశ్చయించుకొనిరి. అనంతరం హ్రజత్ జైద్ ద్వారనే హ్రజత్ జైనబ్‌నకు వివాహ సందేశము పంపిరి. హ్రజత్ ఒప్పుకొన్న తర్వాత ఆమె సోదరుడు అబూ అహ్మద్ బిన్ జహష్ ఆమె తరపున వలి (సంరక్షకులై) నాలుగు వందల దిర్హమ్‌ల మెహెర్‌తో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహమయ్యెను. అరబ్‌లో కొనసాగుచున్న ప్రాచీన ఆచారము ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వంత ఉదాహరణతో ఇస్లాం నుండి పునాదులతో సహా పెకిలి వేయబడెను.

ఇచట ప్రస్తావించదగ్గ మరో విషయమేమనగా జైనబ్ వివాహము గురించి దైవవాణి అందెను, అల్లాహ్ తఆలా ప్రత్యేక ఆదేశముతో ఈ వివాహము జరిగినందున బాహ్య రూపంలో నికాహ్ ఆచారము జరగలేదని సాధారణ చరిత్రకారులు, హదీస్ పండితుల భావన. కాని ఈ భావన సరియైనది కాదు. ఎందుకనగా వివాహము తర్వాత హ్రజత్ జైనబ్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి పద్ధతి ప్రకారము వచ్చిరని బుఖారిలో స్పష్టమైన హదీసు గలదు. దైవాదేశమున్నను వివాహ ఆచారము పాటించబడెను. ఇలా జరగవలసిందేనని తెలివి కూడ సూచించుచున్నది. ఒకటి ఏమనగా సాధారణ నియమములో మినహాయింపు ఏమియును లేకుండెను. దత్తత పుత్రుని కుమారుని భార్యతో వివాహము చేసుకోరాదనే ఒక దురాచమును తొలగించి, దాని ప్రభావమును ముగించాలనే ఉద్దేశముతో ఈ వివాహము జరిగెను. కావున ఈ వివాహమునకు నికాహ్ ప్రకటన చాలా ముఖ్యమైపోయెను. చాలా మంది సాక్షుల సమక్షములో ఇది జరగవలసి యుండెను. తద్వారా ఈ ఆచారము నేటితో ముగిసిపోయినదని ప్రజలకు తెలియును.

హ్రజత్ జైద్ గురించి మరి కొన్ని విషయములు వచ్చే ఖుత్బాలో ప్రస్తావింతునని హుజూరె అన్వర్ తెలిపిరి.

☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................